RNI NO:APTEL /2023/90201

# రాజధాని వాయిస్

తెలుగు దినపత్రిక

web : www.rajadhanivoice.in rajadhanivoicedaily@gmail.com

విలేఖరులు కావలెను

రాజధాని వాయిస్ తెలుగు దినపత్రికలో కొనసాగుటకు
గుంటూరు,పల్నాడు,జిల్లాలలో స్టాఫర్లు
నియోజకవర్గాలకు ఇంచార్జులు మరియు
మండలాల వారిగా విలేఖరులు కావవలెను
ఆసక్తి గలవారు సంప్రదించగలరు.
9030343195
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

సంపుటి : 02 | సంచిక : 336 | 27 మంగళవారం అక్టోబరు 2026 | ఎడిటర్ : పాగళ్ల పూర్ణచంద్రరావు | పేజీలు : 4 | వెల : రూ.1/-

## శ్రీవారిని దర్శించుకున్న భారత ఉప రాష్ట్రపతి



**తిరుమల, రాజధాని వాయిస్ :** భారత ఉప రాష్ట్రపతి గౌ॥ శ్రీ సి.పి. రాధాకృష్ణన్ సోమవారం సాయంత్రం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ముందుగా క్షేత్ర సాంప్రదాయాన్ని పాటిస్తూ ఉప రాష్ట్రపతి శ్రీ వరాహ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీవారి ఆలయం వద్దకు ఉప రాష్ట్రపతి చేరుకోగానే టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణలు ఆయనను సాదరంగా ఆహ్వానించగా, అర్చక బృందం ఆలయ మర్యాదలతో ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. తరువాత ఆయన ధ్వజస్తంభానికి నమస్కరించుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. అటు పిమ్మట శ్రీ వకుళామాత, విమాన వేంకటేశ్వరస్వామి, భాష్యకార్ల సన్నిధి, యోగ నరసింహస్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. భారత ఉపరాష్ట్రపతికి టీటీడీ ఈవో, అదనపు ఈవో స్వామి వారి చిత్ర పటాన్ని, తీర్థప్రసాదాలను అందించారు. ఉప రాష్ట్రపతి శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న బేడి ఆంజనేయస్వామి వారిని కూడా అనంతరం దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖుల్లో జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి శ్రీ అనగాని సత్య ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ,టిటిడి బోర్డు సభ్యులు శ్రీ రామ్మూర్తి, శ్రీ దివాకర్ రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, పలువురు రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి అధికారులు బష్త్ర పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణ రక్షణకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలి: పవన్ కల్యాణ్



**అమరావతి, రాజధాని వాయిస్ :** అర్నబ్ తుపాను దృష్ట్యా అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. తుపాను సన్నద్ధతపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరాశాఖల అధికారులతో పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. తీర ప్రాంతాలు, లోతట్టు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ప్రజల ప్రాణ రక్షణకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. **మున్సిపాలిటీల కమిషనర్లతో మంత్రి నారాయణ సమీక్ష** తుపాను ప్రభావిత మున్సిపాలిటీల కమిషనర్లతో మంత్రి నారాయణ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను కారణంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ముఖ్యంగా విజయవాడ, విశాఖలో కొండ ప్రాంత ప్రజలను తరలించాలని దిశానిర్దేశం చేశారు. కాకినాడలో అధిక ప్రభావం దృష్ట్యా ఆ జిల్లా కలెక్టర్‌తో మంత్రి నారాయణ మాట్లాడారు. 24 గంటలూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## వైద్య పరిశోధనల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

- ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నుంచి నోబెల్ గ్రహీతలు రావాలి
- 40వ వార్షికోత్సవంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఆకాంక్ష
- ఆధునిక సాంకేతికతతో పాటు మానవత్వం అవసరం




**విజయవాడ, అక్టోబర్ 26 రాజధాని వాయిస్ :** భవిష్యత్తులో డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నుంచి నోబెల్ బహుమతి గ్రహీతలు రావాలని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయం 40వ వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకుని విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మంత్రి నారా లోకేశ్, గవర్నర్ హాజరయ్యారు. వైద్య విద్య, పరిశోధన రంగాల్లో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా కృషి చేయాలని ఉపరాష్ట్రపతి సూచించారు. వైద్య రంగంలో నూతన ఆవిష్కరణలు, పరిశోధనలు మానవాళికి ఎంతో మేలు చేస్తాయని పేర్కొంటూ, ప్రాణాంతక వ్యాధులకు మెరుగైన చికిత్సా విధానాలను కనుగొనే దిశగా యువ వైద్యులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. దివంగత ఎన్టీ రామారావు విద్యా, వైద్య, సంక్షేమ, సాంస్కృతిక రంగాలతో పాటు తెలుగు భాషాభివృద్ధికి అందించిన సేవలను ఉపరాష్ట్రపతి కొనియాడారు. దేశంలోనే తొలి ఆరోగ్య విశ్వవిద్యాలయాన్ని స్థాపించడంలో ఎన్టీఆర్ చూపిన దూరదృష్టి ప్రశంసనీయమని అన్నారు. వైద్య విద్యను వ్యవస్థీకృతంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఆరోగ్య విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడం ద్వారా వైద్య రంగానికి ఆయన విశేష సేవ చేశారని గుర్తుచేశారు. అలాగే తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా చెన్నై నగరానికి తాగునీరు అందించేందుకు చేసిన కృషిని ప్రస్తావిస్తూ, ప్రజల అవసరాలను గుర్తించి పరిష్కారాల కోసం పనిచేసిన ఆయన మానవతా దృక్పథాన్ని ప్రశంసించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో వికసిత భారత్ 2047 లక్ష్యానికి అనుగుణంగా గత 12 ఏళ్లలో దేశవ్యాప్తంగా వైద్య కళాశాలలు, వైద్య విద్య సీట్ల సంఖ్య గణనీయంగా పెరిగాయని సీపీ రాధాకృష్ణన్ తెలిపారు. వైద్య విద్య అందుబాటును విస్తరించడం ద్వారా మరింత మంది విద్యార్థులకు వైద్యులుగా ఎదిగే అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. వైద్య రంగంలో పెరుగుతున్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన విద్య, పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు కొత్త పరిష్కారాలను కనుగొనేందుకు విద్యార్థులు అంతర్జాతీయ పరిశోధనల్లో పాల్గొని, శాస్త్రీయ పరిజ్ఞానాన్ని విస్తరించుకోవాలని పిలుపునిచ్చారు. వైద్య రంగంలో కృత్రిమ మేధస్సు, డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పెరుగుతున్నప్పటికీ వైద్యులు మానవత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మరువరాదని ఉపరాష్ట్రపతి హితవు పలికారు. ఆధునిక సాంకేతికత వ్యాధుల నిర్ధారణ, చికిత్సలో సహాయపడగలిగినా రోగుల పట్ల కరుణ, ఆత్మీయత, మానవీయ దృక్పథం వైద్య వృత్తిలో అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. రోగుల సమస్యలను శ్రద్ధగా వినడం, వారి పరిస్థితిని అర్థం చేసుకోవడం, తగిన చికిత్స అందించడంతో పాటు మానసిక ధైర్యాన్ని కల్పించడం కూడా వైద్యుల బాధ్యతలో భాగమని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించు కుంటూనే మానవ సంబంధాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సమాజంలో మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు వైద్యులు, యువత చురుకుగా ముందుకు రావాలని సీపీ రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా యువతను వ్యసనాల నుంచి దూరంగా ఉంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, అవసరమైన వారికి వైద్య సహాయం అందేలా చూడటం ప్రాధాన్యమని పేర్కొన్నారు. వైద్య విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యతను గుర్తించి ప్రజారోగ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి మంత్రి నారా లోకేశ్, గవర్నర్ హాజరైన నేపథ్యంలో, నాణ్యమైన వైద్య విద్య, పరిశోధన, మానవీయ సేవల సమన్వయంతో ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఉపరాష్ట్రపతి ఆశాభావం వ్యక్తం చేశారు.

## తుఫానుతో భారీ వర్షాలకు ఆస్కారం



**అమరావతి, అక్టోబరు 26 రాజధాని వాయిస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన ఆర్నబ్ తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర యంత్రాంగం అప్రమత్తం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. క్యాంపు కార్యాలయం నుంచి ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో సీఎం వర్చువల్‌గా సమీక్షించారు. రేపటి కల్లా తీవ్ర తుఫానుగా మారి ఇది రాష్ట్రంపై ప్రభావం చూపే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం హెచ్చరికల రీత్యా ఆయా తీరప్రాంత జిల్లాల కలెక్టర్లు ముందస్తు చర్యలు చేపట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ నెల 28వ తేదీన ఆర్నబ్ తీవ్ర తుఫాను బాపట్ల-విశాఖ మధ్య యానాం వద్ద తీరాన్ని దాటే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమం త్రికి వివరించారు. తుఫాను కారణంగా రేపు మధ్యాహ్నం నుంచి శ్రీకాకుళం నుంచి నెల్లూరు జిల్లా వరకూ వివిధ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలకు ఆస్కారం ఉందని తెలిపారు. అలాగే తీరప్రాంతాల వెంబడి బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని సీఎంకు తెలియచేశారు. తుఫాను ప్రభావంతో ఉత్తర కోస్తాంధ్ర జిల్లాలు, కోనసీమ, తూర్పు, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పలనాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఈ నెల 28,29 తేదీల్లో భారీ వర్షాలు, కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వివరించారు. అర్నబ్ తుఫాన్ విషయంలో రాష్ట్రం తీసుకుంటున్న ముందస్తు చర్యలను ఎప్పటికప్పుడు కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. **షెల్టర్లకు లోతట్టు ప్రాంతాల ప్రజలు**

తుఫాను ప్రభావం నేపథ్యంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ముంపు ప్రాంతాల్లోని ప్రజలను తుఫాను షెల్టర్లకు తరలించాలని సీఎం నిర్దశించారు. వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణీలు, శిశువులకు తొలి ప్రాధాన్యతనిచ్చి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 4,711 మంది గర్భిణీలను ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలకు, ఆస్పత్రులకు తరలించే ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ప్రభావిత జిల్లాల్లోని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య బృందాలను, అంబులెన్సులను సిద్ధంగా ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో 7 ఎన్డీఆర్ఎఫ్ 8 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను 11 ప్రభావిత జిల్లాల్లో మోహరించాలని సీఎం సూచించారు. ఎన్టీఆర్, విశాఖపట్నం జిల్లాల్లో అదనపు బలగాలను రిజర్వ్‌లో ఉంచాన్నారు. మెరైన్ పోలీసులతో పాటు నౌకాదళంతోపాటు కోస్టుగార్డుల సేవలను ఈ తుఫాన్ సహాయక చర్యల్లో వినియోగించుకునేలా చూడాలని సీఎం నిర్దేశించారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులందరినీ సురక్షితంగా తీరప్రాంతానికి తిరిగి రప్పించామని అధికారులు వివరించారు. మొత్తం 30,043 పడవలు సురక్షితంగా హార్బర్‌లకు చేరుకున్నాయని తెలిపారు.

## పొత్తు ధర్మం పాటించాల్సిందే..



**అమరావతి, రాజధాని వాయిస్ :** స్థానిక ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో అభ్యర్థులు, పార్టీ నేతల పనితీరుపై సీఎం చంద్రబాబు దృష్టి సారించారు. కార్పొరేషన్, మున్సిపాలిటీలు, మండలాల్లో క్షేత్రస్థాయిలో పరిణామాలపై నివేదికలు తెప్పించుకుంటున్నారు. విభేదాలున్న చోట్ల స్థానిక ఎమ్మెల్యే, జిల్లా నేతలతో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ నేరుగా మాట్లాడుతున్నారు. సమస్యలు పరిష్కరించుకొని కలిసి పని చేయాల్సిందేనని స్పష్టంగా చెబుతున్నారు. పాజిటివ్ వాతావరణాన్ని చెడగొట్టేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. కూటమి పార్టీల మధ్య సమన్వయం, పొత్తు ధర్మం పాటించాలని ఇప్పటికే అధిష్ఠానం ఆదేశించింది. కూటమి అభ్యర్థులకు వ్యతిరేకంగా పని చేస్తే సహించేది లేదని స్పష్టం చేసింది. పార్టీ నిర్ణయాన్ని ధిక్కరిస్తే.. సస్పెండ్ చేసేందుకూ వెనుకాడబోమని చంద్రబాబు హెచ్చరించారు.

## అర్నబ్ తుపాను.. రూ.27 కోట్లు విడుదల చేసిన ఏపీ ప్రభుత్వం

**అమరావతి, అక్టోబరు 26 రాజధాని వాయిస్ :** రాష్ట్రంలో అర్నబ్ తుపాను సహాయక చర్యల కోసం ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. తుపాను ప్రభావిత 20 జిల్లాలకు రూ.27 కోట్లు మంజూరు చేసింది. ప్రభావం ఎక్కువగా ఉన్న బాపట్ల, కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, తూర్పు గోదావరి, కాకినాడ, అనకాపల్లి జిల్లాలకు రూ.2 కోట్ల చొప్పున, ప్రకాశం, మార్కాపురం, గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు, అల్లూరి సీతారామరాజు, పోలవరం, పార్వతీపురం మన్యం, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు రూ. కోటి చొప్పున కేటాయించింది. పునరావాస శిబిరాలు, రక్షిత మంచినీరు, ఆహారం, పాలు, ఆరోగ్య శిబిరాలు, పారిశుద్ధ్యం, రహదారులు, ఇరిగేషన్ అత్యవసర మరమ్మతుల కోసం వీటిని వినియోగించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఆదేశించారు.

## ‘సర్’ నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే.. సుప్రీంకోర్టులో ఈసీ అఫిడవిట్

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టాలన్న తన నిర్ణయాన్ని ఎన్నికల సంఘం సుప్రీంకోర్టులో సమర్థించుకుంది. ‘సర్’ ప్రక్రియను చట్టప్రకారమే చేపట్టామని.. దీనికి సంబంధించి జారీ చేసిన మూడు ఉత్తర్వులను సీఈసీ, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు ఏకగ్రీవంగా ఆమోదించారని పేర్కొంది. ఓటర్ల నమోదుకు ఉపయోగించే ‘ఫారం 6’లో మార్పులు చేశారని, ఇతర నిర్ణయాలను కూడా ఇద్దరు ఎన్నికల కమిషనర్ల ఆమోదం లేకుండానే తీసుకున్నారంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ఆదేశం మేరకు ఈసీ సోమవారం అఫిడవిట్ దాఖలు చేసింది. సీఈసీ, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు ఈ అఫిడవిట్‌ను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు వెల్లడించింది. చట్టంలో గానీ, ఓటర్ల నమోదుకు ఉపయోగించే ‘ఫారం 6’లో గానీ ఎటువంటి సవరణలు చేయలేదని ఎన్నికల సంఘం తన అఫిడవిట్‌లో స్పష్టం చేసింది. వార్తా పత్రికల్లో వచ్చే కథనాలను చట్టపరంగా సాక్ష్యంగా పరిగణించరని.. అందువల్ల, సీఈసీని ఆయన విధులు నిర్వహించకుండా అడ్డుకోలేరని పేర్కొంది. ‘సర్’ ఉత్తర్వుల ద్వారా ‘ఫారం 6’ను సవరించారన్న వాదనను ఖండిస్తూ.. ఈ ప్రక్రియ కోసం ఉపయోగించిన డిక్లరేషన్ అనేది ఒక ప్రత్యేక పత్రమని, అది ‘ఫారం 6’లో భాగం కాదని తెలిపింది. ఈ నేపథ్యంలో సంబంధిత పిటిషన్లను కొట్టేయాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరింది.

## ఏపీకి మరో పెట్టుబడి.. 750 ఉద్యోగాలు: నారా లోకేశ్ పోస్టు



**అమరావతి, అక్టోబరు 26 రాజధాని వాయిస్ :** ఏపీకి మరో పెట్టుబడి వచ్చింది. దేశంలో ప్రముఖ ఆయిల్ పామ్ సాగు, ప్రాసెసింగ్ సంస్థ త్రీ ఎఫ్ ఆయిల్ పామ్ రూ.224 కోట్ల పెట్టుబడులు పెడుతోందని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లాలోని నల్లజర్లలో ఈ సంస్థ ఆయిల్‌పామ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి.. ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ చేపట్టనుందని తెలిపారు. తద్వారా గోదావరి ప్రాంతంలోని వేలాది మంది ఆయిల్ పామ్ రైతులకు ప్రాసెసింగ్, శుద్ధి మరింత చేరువకావడంతో వారి ఆదాయాలు పెరుగుతాయని, వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని పేర్కొన్నారు. ఈ సంస్థ పెట్టుబడులతో 750 ఉద్యోగాలు వస్తాయని లోకేశ్ తెలిపారు. పెట్టుబడులను ఆకర్షిస్తూ రాష్ట్రంలోని ప్రతి మూలకూ అభివృద్ధిని తీసుకెళ్లే విధానాలను అనుసరిస్తున్నామన్నారు. ‘చెప్పాం.. చేసి చూపించాం’ అంటూ తన ‘ఎక్స్’ పోస్టులో పేర్కొన్నారు.

# అర్నాబ్ తుపాను హెచ్చరిక.. యంత్రాంగం అప్రమత్తం

- సహాయక చర్యలకు పోలీసు బృందాలు సిద్ధం
- తీర, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు: ఎస్పీ తుహిన్ సిన్హా
- అత్యవసర పరిస్థితుల్లో 112, 100 నంబర్లకు సమాచారం




**అనకాపల్లి, రాజధాని వాయిస్ :** అర్నాబ్ తుపాను ముప్పు నేపథ్యంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేందుకు జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైందని అనకాపల్లి జిల్లా పోలీసు అధికారి తుహిన్ సిన్హా తెలిపారు. తీరప్రాంతాలు, లోతట్టు గ్రామాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండటంతో పాటు అధికారులకు సహకరించాలని కోరారు. తుపాను పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పోలీసు శాఖ సహాయక చర్యలకు సిద్ధమవుతోందని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజలు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు జాతీయ విపత్తు స్పందన దళం, రాష్ట్ర విపత్తు స్పందన దళం, అగ్నిమాపక శాఖలతో సమన్వయం చేసుకోవాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. పోలీసు శీఘ్ర స్పందన బృందాలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, తీరప్రాంతాలు, లోతట్టు గ్రామాల్లో నిరంతర గస్తీ నిర్వహించాలని సూచించారు. తుపాను ముప్పు తొలగే వరకు పోలీసు సిబ్బంది, అత్యవసర సేవల అధికారులు అందుబాటులో ఉండాలని, సెలవులు మంజూరు చేయవద్దని ఆదేశించారు. తుపానుపై సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు, వదంతులు వ్యాప్తి చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.లోతట్టు ప్రాంతాలు, తీరప్రాంతాల్లో నివసించే ప్రజలను రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైనప్పుడు సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని ఎస్పీ సూచించారు. ఆయా కేంద్రాల్లో స్వచ్ఛమైన తాగునీరు, నాణ్యమైన ఆహారం, ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని అధికారులకు తెలిపారు. వాతావరణం అనుకూలించే వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.భారీ వర్షాలు, ఈదురుగాలులు వీచే సమయంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని ఎస్పీ సూచించారు. కూలిపోయే ప్రమాదం ఉన్న చెట్లు, విద్యుత్ స్తంభాలు, ప్రకటన బోర్డులు, శిథిలావస్థలోని భవనాల సమీపంలో నిలబడవద్దని హెచ్చరించారు. తెగిపడిన విద్యుత్ తీగలను తాకకుండా విద్యుత్ శాఖకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, కాజ్‌వేలు, వరద నీరు చేరిన రహదారులను దాటేందుకు ప్రయత్నించవద్దని సూచించారు. తాగునీరు, నిల్వ ఆహారం, అవసరమైన మందులు, టార్చ్‌లైట్లు సిద్ధంగా ఉంచుకోవడంతో పాటు మొబైల్ ఫోన్లను ముందుగానే పూర్తిగా ఛార్జింగ్ చేసుకోవాలని కోరారు. తుపానుకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో వచ్చే నిర్ధారణలేని సమాచారాన్ని నమ్మకుండా, ప్రభుత్వ అధికారిక హెచ్చరికలను మాత్రమే అనుసరించాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయం కోసం 112 లేదా 100 నంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు. ప్రజల ప్రాణాలను కాపాడటం పోలీసు శాఖ ప్రధాన కర్తవ్యమని, అవసరమైన సహాయక చర్యల కోసం సిబ్బంది అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. తుపాను ముప్పును ఎదుర్కొనేందుకు ప్రజలు, పోలీసు శాఖ, ఇతర ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి అధికారులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మంగళగిరిలో తెదేపాలోకి భారీగా చేరికలు

- పలు గ్రామాల నుంచి పార్టీలో చేరిన నాయకులు
- సీపీఎం, వైకాపా నేతల చేరిక
- కాట్రగడ్డ శివన్నారాయణకు తెదేపా కండువా
- సుమారు 200 కుటుంబాలకు పార్టీలో స్వాగతం పలికిన నారా లోకేశ్



**మంగళగిరి, రాజధాని వాయిస్ :** మంగళగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు జరిగాయి. వివిధ గ్రామాలకు చెందిన సీపీఎం, వైకాపా నాయకులతో పాటు సుమారు 200 కుటుంబాలు తెదేపాలో చేరాయి. కొలనుకొండకు చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు కాట్రగడ్డ శివన్నారాయణ, ఆత్మకూరుకు చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు ముసలి జ్యోతిబసు ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఆయా గ్రామాల్లో రాజకీయంగా గుర్తింపు ఉన్న నాయకులు ఇతర పార్టీలను వీడి తెదేపాలో చేరడంతో ఈ పరిణామం స్థానిక రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.పేరుకలపూడికి చెందిన వైకాపా సీనియర్ నాయకుడు నూతలపాటి చెన్నకేశవరావు, ఈమని గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు ఉయ్యూరు వెంకటేశ్వరరావు కూడా తెదేపాలో చేరారు. ఈమనికి చెందిన వైకాపా నాయకుడు ముద్రబోయిన శ్రీను, చిలువూరుకు చెందిన వైకాపా నాయకుడు షేక్ యూసబ్ సైతం పార్టీ కండువా కప్పుకున్నారు. వివిధ గ్రామాలకు చెందిన నాయకులు ఒకేసారి పార్టీలో చేరడం ద్వారా మంగళగిరి నియోజకవర్గంలో రాజకీయ చేరికలు చర్చనీయాంశంగా మారాయి.ఈ చేరికల కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్ పాల్గొని పార్టీలో చేరిన నాయకులు, కుటుంబాలకు తెదేపా కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిని సాదరంగా స్వాగతిస్తూ, వారి చేరికను గుర్తించారు. సీపీఎం, వైకాపాలకు చెందిన నాయకులు తెదేపాలో చేరడం ఈ కార్యక్రమంలో ప్రధాన అంశంగా నిలిచింది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారితో కలిసి కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరి నియోజకవర్గంలోని కొలనుకొండ, ఆత్మకూరు, పేరుకలపూడి, ఈమని, చిలువూరు ప్రాంతాలకు చెందిన నాయకులు ఈ కార్యక్రమంలో భాగమయ్యారు. స్థానిక స్థాయిలో రాజకీయ పార్టీల మధ్య జరుగుతున్న చేరికలు ఆయా గ్రామాల్లో పార్టీ బలాబలాలపై చర్చకు దారితీస్తున్నాయి. అయితే, ఈ చేరికల వల్ల నియోజకవర్గ రాజకీయాలపై ఎలాంటి ప్రభావం ఉంటుందనే అంశంపై ఇప్పుడే నిర్ధారణకు రావడం సాధ్యం కాదు.సుమారు 200 కుటుంబాలు తెదేపాలో చేరినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. మంత్రి నారా లోకేశ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు పేర్కొన్నాయి. వివిధ పార్టీల నుంచి వచ్చిన నాయకులు, కుటుంబ సభ్యులు తెదేపాలో చేరడంతో మంగళగిరి నియోజకవర్గంలో ఈ కార్యక్రమానికి ప్రాధాన్యం ఏర్పడింది. చేరికలకు సంబంధించిన వివరాలను పార్టీ వర్గాలు వెల్లడించగా, ఈ పరిణామాలపై ఇతర పార్టీల స్పందన గురించి సమాచారం అందుబాటులో లేదు.

# ఏపీ హైకోర్టులో జస్టిస్ అవినాష్ సోమకాంత్ బాటే సంతాప సభ



**అమరావతి, రాజధాని వాయిస్ :** జస్టిస్ అవినాష్ సోమకాంత్ బాటే న్యాయ సేవలు శ్లాఘనీయ మని, ఆయన సూక్ష్మ పరిశీలనతో కేసులు పరిశీలించిన విధానం యువ న్యాయవాదుల కు ఆదర్శనీయమని ఏపీ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూ ర్తిగా పని చేసిన దివంగత జస్టిస్ అవినాష్ సోమకాంత్ బాటే సంతాప సభ సోమవారం మొదటి కోర్టు హాల్ లో నిర్వహించారు. ముందుగా జస్టిస్ అవినాష్ సోమకాంత్ బాటే మృతికి సంతాప సూచకంగా ఫుల్ కోర్టు నిమిషం మౌనం పాటించి ఘన నివాళులర్పించింది.జస్టిస్ బాటే కుటుంబ సభ్యులకు కోర్టు హాల్ లో నిర్వహించే సంతాప సభ కార్యక్రమాన్ని వర్చువల్ గా పాల్గొనేలా అవకాశం కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఏపీ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి లీసా గిల్ మాట్లాడుతూ జస్టిస్ అవినాష్ సోమకాంత్ బాటే 25 నవంబర్ 1937 సంవత్సరంలో మహారాష్ట్రలో జన్మించారని తెలిపారు.చిన్నతనం నుండి జస్టిస్ అవినాష్ సోమకాంత్ బాటే చదువులోనూ,ఆటల్లోనూ చురుకైన విద్యార్థిగా గుర్తింపు పొందారని అన్నారు.ముఖ్యంగా క్రీడల్లో క్రికెట్,హాకీ,టెన్నిస్ లపై మక్కువ చూపేవారని గుర్తు చేశారు. ఆయన మహారాష్ట్రలో న్యాయవాదిగా మరియు జ్యుడీషియల్ సర్వీసెస్‌లో కెరీర్‌ను ప్రారంభించారని తెలిపారు.ఆయన చట్టపరమైన పరిజ్ఞానాన్ని గుర్తించి 1994 అక్టోబరు 6న బొంబాయి హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమించడం జరిగిందన్నారు.అదే ఏడాది బదిలీపై 1994 నవంబరు 5న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు వచ్చారని,1996 జూన్ 3న శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు.ఉమ్మడి ఏపీ హైకోర్టులో తన పదవీ కాలంలో డివిజన్ బెంచ్ మరియు సింగిల్ జడ్జిగా వేలాది కేసులను పరిష్కరించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు.1999 నవంబరు 25న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా పదవీ విరమణ చేయడం జరిగిందన్నారు.రిటైర్మెంట్ తర్వాత జస్టిస్ అవినాష్ సోమకాంత్ బాటే 'మహారాష్ట్ర అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్' (మాట్) ఔరంగాబాద్ బెంచ్ వైస్ చైర్మన్‌గా రెండేళ్ల పాటు సేవలు అందించారని తెలిపారు.జస్టిస్ అవినాష్ సోమకాంత్ బాటే కేసు రికార్డులను అత్యంత క్షుణ్ణంగా పరిశీలించడంలో, నిష్పాక్షికతతో వ్యవహరించడంలో మరియు న్యాయం పట్ల అచంచలమైన నిబద్ధతను ప్రదర్శించడంలో ఆయన ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని స్మరించుకున్నారు. అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఏపీ అడ్వకేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రభునాథ్ వాసిరెడ్డి లు జస్టిస్ అవినాష్ సోమకాంత్ బాటే న్యాయ ప్రస్థానాన్ని స్మరించుకుంటూ ఆయన చూపిన బాట అందరికీ ఆదర్శనీమని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఫుల్ బెంచ్ న్యాయమూర్తులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. లక్ష్మీనారాయణ,ఏపీ బార్ కౌన్సిల్ ఛైర్మన్ బాలాజీ,బార్ కౌన్సిల్ ప్రతినిధులు,ప్రభుత్వ సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల పర్యవేక్షణలో సూక్ష్మ పరిశీలకులదే కీలక పాత్ర

- ప్రశాంత, పారదర్శక పోలింగ్‌కు ప్రత్యేక శ్రద్ధ
- ఓటర్ల గోప్యత పరిరక్షణకు ప్రాధాన్యం
- నిబంధనల అమలుపై నిరంతర పర్యవేక్షణ
- ముందస్తు చర్యలు చేపట్టాలని వ్యయ పరిశీలకురాలి సూచన



**గుంటూరు, రాజధాని వాయిస్ :** ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించడంలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమని సాధారణ పరిశీలకుడు వీరబ్రహ్మయ్య తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ముగిసే వరకు ప్రతి అంశాన్ని నిశితంగా గమనించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో నిబంధనలు సక్రమంగా అమలవుతున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలిస్తూ, ఎలాంటి లోపాలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల్లో జరిగే పరిణామాలను నిరంతరం గమనించి, ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా సాగేలా బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఓటర్ల గోప్యతను కాపాడటం సూక్ష్మ పరిశీలకుల ప్రధాన బాధ్యతల్లో ఒకటని వీరబ్రహ్మయ్య పేర్కొన్నారు. ఓటు వేసే సమయంలో ఓటర్లకు సంబంధించిన గోప్యతకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అనధికార వ్యక్తులు ప్రవేశించకుండా నిబంధనలకు అనుగుణంగా పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో ఏవైనా ఉల్లంఘనలు లేదా అవాంఛనీయ పరిణామాలు గుర్తించినప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు.పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి ముఖ్యమైన అంశాన్ని నమోదు చేసి, అవసరమైన నివేదికలను సమర్పించాలని సాధారణ పరిశీలకుడు సూచించారు. పోలింగ్ ప్రారంభం, కొనసాగింపు, ముగింపు దశల్లో చోటుచేసుకునే పరిణామాలను క్రమబద్ధంగా పరిశీలించడం ద్వారా ఎన్నికల నిర్వహణలో పారదర్శకతను పెంపొందించవచ్చని తెలిపారు. విధుల నిర్వహణలో అప్రమత్తత, నిష్పక్షపాత ధోరణి, నిబంధనలపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ఎన్నికల నిర్వహణలో ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా సమస్యలను నివారించవచ్చని వ్యయ పరిశీలకురాలు నందిని సలారియా తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు, పరిశీలకులు తమ విధులను నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో నిబంధనల అమలుతో పాటు వ్యయ సంబంధిత అంశాలపై కూడా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. విధుల నిర్వహణలో ఎదురయ్యే సందేహాలను సంబంధిత అధికారులతో సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, ముందస్తు సన్నద్ధతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి పాల్గొన్నారు. సూక్ష్మ పరిశీలకులకు ఎన్నికల విధులు, పోలింగ్ కేంద్రాల్లో పర్యవేక్షణ, ఓటర్ల గోప్యత పరిరక్షణ, నిబంధనల అమలు, నివేదికల సమర్పణ వంటి అంశాలపై మార్గదర్శకాలు అందించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రతి పరిశీలకుడు తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని అధికారులు సూచించారు. పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు సమన్వయం, అప్రమత్తత, నిబంధనల పాటింపు కీలకమని ఈ సందర్భంగా వివరించారు.

# 'అర్నబ్' తీవ్ర తుఫాను నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అమరావతి, రాజధాని వాయిస్**

బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్నబ్' తుఫాను తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు, రైతులు, మత్స్యకారులు, పశుపోషకులు, పౌల్ట్రీ రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. పశ్చిమ మధ్య ప్రాంతంలో కొనసాగిన తీవ్ర వాయుగుండం తుఫానుగా మారిందన్నారు. అక్టోబర్ 26 అర్ధరాత్రికి తీవ్ర తుఫానుగా, 27న అత్యంత తీవ్ర తుఫానుగా బలపడి, 28వ తేదీ ఉదయం బాపట్ల--విశాఖపట్నం మధ్య ఆంధ్రప్రదేశ్--యానాం తీరాన్ని దాటే అవకాశముందన్నారు. తీరం దాటే సమయంలో గంటకు 115--125 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉండగా, గరిష్ఠంగా 140 కిలోమీటర్లకు చేరవచ్చని హెచ్చరించారు. అక్టోబర్ 27, 28 తేదీల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే ప్రమాదమున్నందున అధికారులు జారీచేసే హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.తీరప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అవసరమైతే ముందుగానే సురక్షిత ప్రాంతాలు, పునరావాస శిబిరాలకు తరలివెళ్లాలని, అత్యవసర మందులు, తాగునీరు, పొడి ఆహారం, టార్చ్‌లైట్లు, బ్యాటరీలు, మొబైల్ ఛార్జర్లు, ముఖ్యమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన తీగలు, పెద్ద చెట్లు, బలహీన భవనాలు, హోర్డింగులు, నిర్మాణ ప్రాంతాలకు దూరంగా ఉండాలని, వరదనీటిలో మునిగిన విద్యుత్ పరికరాలను తాకవద్దని స్పష్టం చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, దివ్యాంగుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అనవసర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. కలుషిత నీటిని వినియోగించకుండా కాచి చల్లార్చిన నీటిని తాగాలని, భారీ గాలులు, ఉరుములు, పిడుగుల సమయంలో బయటకు వెళ్లవద్దని కోరారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని, ఇప్పటికే సముద్రంలో ఉన్న పడవలు తక్షణమే సురక్షిత తీరాలకు చేరుకోవాలని ఆదేశించారు. పడవలు, వలలు, ఇంజిన్లు, ఇతర సామగ్రిని భద్రపరచుకోవడంతో పాటు బీచ్‌లు, రేవులు, సముద్రపు గట్ల వద్దకు ఎవరూ వెళ్లవద్దని హెచ్చరించారు.తుఫాను ప్రభావంతో పంటలకు నష్టం వాటిల్లకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. కోతకు సిద్ధంగా ఉన్న వరి, పత్తి, మొక్కజొన్న, వేరుశనగ, మినుము, పెసర, కంది తదితర పంటలను వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడు కోసి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ధాన్యం,



వ్యవసాయ ఉత్పత్తులు తడవకుండా టార్పాలిన్లతో కప్పి భద్రపరచుకోవాలన్నారు. పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా మురుగు కాలువలను శుభ్రం చేయాలని, వరి పైరుపై వర్షాల సమయంలో యూరియా, ఇతర ఎరువుల పైపూతను వాయిదా వేయాలని సూచించారు. పత్తిలో పింక్ బోల్‌వార్మ్, తామర పురుగులు, మొక్కజొన్నలో కాండం కుళ్లు, కత్తెర పురుగు, వేరుశనగలో టిక్కా ఆకుమచ్చ, వేరు కుళ్లు, పప్పుధాన్యాల్లో కాయ తొలుచు పురుగుల ఉధృతిని వర్షాల అనంతరం పరిశీలించాలన్నారు. తడిసిన పత్తి, ధాన్యం, కాయలు, గింజలను పూర్తిగా ఆరబెట్టిన తరువాతే నిల్వ చేయాలని తెలిపారు.

# రాహుల్ గాంధీకి పరువు నష్టం కేసులో ఊరట

**ఢిల్లీ, రాజధాని వాయిస్ :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి పరువు నష్టం కేసులో ఊరట లభించింది. బీజేపీ నేత అమిత్ షాపై 2018లో చేసిన వ్యాఖ్యలకు సంబంధించి ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పుర్ ప్రత్యేక ఎంపీ, ఎమ్మెల్యే కోర్టులో కొనసాగుతున్న కేసులో సోమవారం ఆయనను నిర్దోషిగా ప్రకటించినట్లు సంబంధిత కథనంలో పేర్కొన్నారు. అదనపు ప్రధాన న్యాయ మేజిస్ట్రేట్ శుభమ్ వర్మ ఈ తీర్పు వెలువరించినట్లు సమాచారం. ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తూ, నిజం గెలిచిందని వ్యాఖ్యానించింది. తీర్పు వెలువడిన సమయంలో రాహుల్ గాంధీ కోర్టులోనే ఉన్నారని, అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారని కథనం వెల్లడించి ంది. కోర్టు తీర్పుపై స్పందించిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బీజేపీపై విమర్శలు చేశారు. బీజేపీ అధికారంలోకి రావడానికి నేరాలకు పాల్పడినవారిని ప్రోత్సహిస్తోందని ఆయన ఆరోపించారు. ఆ పార్టీకి వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగుతుందని, అయితే అది హింసకు తావులేకుండా మహాత్మా గాంధీ చూపిన మార్గంలోనే సాగుతుందని తెలిపారు. ప్రేమ, కరుణ, పట్టుదలతో రాజకీయంగా ఎదుర్కొంటామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల్లో పరువు నష్టం కలిగించే అంశం లేదని కోర్టు స్పష్టం చేసిందని వేణుగోపాల్ అన్నారు. ఇవన్నీ కాంగ్రెస్ నేతలు వ్యక్తం చేసిన అభిప్రాయాలుగా చూడాలి.ఈ కేసుకు సంబంధించిన వివరాల ప్రకారం, 2018లో కర్ణాటక శాసనసభ ఎన్నికలకు ముందు అమిత్ షాపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. అప్పట్లో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న అమిత్ షాపై బెంగళూరులో జరిగిన మీడియా సమావేశంలో రాహుల్ వ్యాఖ్యలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. హత్య కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తి బీజేపీ అధ్యక్షుడిగా ఉన్నారని రాహుల్ అన్నట్లు ఫిర్యాదుదారు ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు అమిత్ షా ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొంటూ సుల్తాన్‌పుర్‌కు చెందిన బీజేపీ నేత విజయ్ మిశ్రా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.విజయ్ మిశ్రా 2018 ఆగస్టు 4న పరువు నష్టం ఫిర్యాదు దాఖలు చేశారు. ఈ కేసులో రాహుల్ గాంధీ 2023లో కోర్టుకు హాజరై బెయిల్ పొందినట్లు కథనం తెలిపింది. అనంతరం విచారణ కొనసాగింది. రాహుల్ వ్యాఖ్యలను సందర్భం నుంచి విడదీసి చూస్తున్నారని ఆయన తరఫు న్యాయవాదులు వాదించినట్లు సమాచారం. అమిత్ షాను వ్యక్తిగతంగా కించపరచాలనే ఉద్దేశంతో వ్యాఖ్యలు చేయలేదని రాహుల్ తరఫున న్యాయవాది కోర్టులో వాదించారు. తాజా తీర్పులో ఫిర్యాదుదారునికి కేసు దాఖలు చేసేందుకు చట్టపరమైన అర్హత లేదని కోర్టు నిర్ధారించినట్లు రాహుల్ తరఫు న్యాయవాది కాశీ ప్రసాద్ శుక్లా పేర్కొన్నారు.తీర్పు వెలువడిన వెంటనే కాంగ్రెస్ కార్యకర్తలు కోర్టు వెలుపల సంబరాలు జరుపుకుని, మిఠాయిలు పంచుతూ నినాదాలు చేసినట్లు కథనం పేర్కొంది. అయితే తీర్పు ఉత్తర్వులను పూర్తిగా పరిశీలించిన తర్వాతే కేసును కొట్టివేయడానికి గల నిర్దిష్ట కారణాలను వివరించగలమని రాహుల్ తరఫు న్యాయవాది కాశీ ప్రసాద్ శుక్లా తెలిపారు.

# కొడవలూరులో వైసీపీకి ఎదురుదెబ్బ

**నెల్లూరు, రాజధాని వాయిస్ :** కొడవలూరు మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. కొడవలూరు మండలం పెమ్మారెడ్డిపాళెం ఎంపీటీసీ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న మాజీ సర్పంచ్ వల్లహాపురం నవీన్‌తో పాటు 30 మందికిపైగా నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వెల్లడించారు. మండల తెలుగు యువత అధ్యక్షుడు సూర్య ఆధ్వర్యంలో నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించినట్లు ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. కొడవలూరు మండలంలో చోటుచేసుకున్న ఈ రాజకీయ పరిణామం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. వల్లహాపురం నవీన్‌తో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరడం పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానికంగా ప్రజలతో సంబంధాలు కలిగిన నాయకులు పార్టీలోకి రావడం ద్వారా గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కొత్తగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు ఆమె స్వాగతం పలుకుతూ, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, వారి అవసరాలకు అనుగుణంగా పనిచేయడం ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సూచించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించడంతోపాటు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ



